ప్రజాశక్తి
ఆదివారం 4 జనవరి 2026 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మాతృభాషపై ఆసక్తి పెంచండి

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహం
- ఘనంగా ప్రపంచ తెలుగు మహాసభ ప్రారంభం
- హాజరైన ప్రముఖులు, సాహితీవేత్తలు

తెలుగుతల్లి, ఎన్‌టిఆర్ విగ్రహాల వద్ద పుష్పాంజలి

ప్రసంగిస్తున్న జస్టిస్ నరసింహా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు శనివారం స్థానిక ఏటుకూరు రోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ ఆలయ ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిగంటం శ్రీనరసింహ జ్యోతి ప్రజల్వన చేసి మహాసభను ప్రారంభించారు. శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, విశ్వయోగి విశ్వంజి, జెడి లక్ష్మీనారాయణ, కరిమెల్లా వరప్రసాద్ హాజరయ్యారు. వెయ్యిమంది గాయకుల అన్నమయ్య పద గళార్చనల మధ్య అత్యంత వైభవంగా ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభించారు. కళాకారులు ప్రదర్శించిన భరత నాట్యం, కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో జస్టిస్ నరసింహ

▶ 2లో

ఉనికికి ఢోకా లేదు.. ఔన్నత్యాన్ని కాపాడాలి..

ప్రపంచ తెలుగు మహాసభలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సమాజంలో సాంకేతికంగా ఎన్ని మార్పులు వస్తున్నా తెలుగు భాష తన ఉనికిని ఏ మాత్రమూ కోల్పోలేదని ఒడిస్సా గవర్నర్ కంభపాటి హరిబాబు అన్నారు. తెలుగు మహాసభల్లో భాగంగా జరిగిన పూర్ణకుంభాల పురస్కారాల సభలో ఆయన ప్రసంగించారు. తెలుగు భాషా, సంప్రదాయం ఎన్నో విలువలు నేర్పి చక్కటి వ్యక్తిత్వాన్ని అందించిందన్నారు. తెలుగు భాష

▶ 2లో

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీపై రైతుల నిరసన

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ, పరిసర గ్రామాల్లోని పొలాల్లో ఉండే విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు చోరికి గురౌతున్నాయని, దొంగల్ని పట్టుకొని శిక్షించాలని, నూతన ట్రాన్స్ పార్మర్లను వెంటనే ఇప్పించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం నిరసన తెలిపి సిఐ వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతు కొమ్మారెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ పట్టణ శివారులోని హైవే పక్కన వున్న తన పొలంలోని ట్రాన్స్‌పార్మర్‌ను పగలగొట్టి, రాగి వైరును దొంగిలించుకుపోయారని, పంట కాపాడుకోవటానికి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఇప్పించాలని ఆవేదవ వ్యక్తం చేశారు. మరోరైతు పాశం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మూడు నెలల క్రితం తన పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి వైరును చోరీ చేశారని, ఇప్పటి వరకు తనకు నూతన ట్రాన్స్‌పార్మర్ అందలేదని, అధికారులను అడిగితేపై నుండి ఇంకా మంజూరు కాలేదని, మంజూరైతేనే ఇస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారని ఆవేదనకు గురయ్యాడు. నెలల తరబడి ట్రాన్స్ ఫార్మర్ల రాకపోతే పంటను ఎలా కాపాడుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సుమారు 150 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయని, దొంగల్ని పట్టుకొని, కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చోరీలు జరక్కుండా చూడాలని రైతులు కోరారు.

పట్టణాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యం

ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ పనులకు శంకుస్థాపనలో మంత్రులు చంద్రశేఖర్, నారాయణ

2లో

పుస్తకాలతో కలెక్టర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపు మేరకు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారు పుష్పగుచ్చాలకు బదులు పుస్తకాలు బహూకరించారు. నోటు పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్‌లు, జామెంట్రీ బాక్స్‌లు, దుప్పట్లు పెద్ద సంఖ్యలో అందించారు. ఈ పుస్తకాలను, ఇతర విద్యా సామగ్రిని విద్యార్థులకు అందచేసి, సద్వినియోగం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో వీటిని అందిస్తామన్నారు. పుష్పగుచ్చాలు కొద్దిసేపటికి వాడిపోతాయని, పుస్తకాలు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని చెప్పారు.

వచ్చేనెల 7,8 తేదీల్లో కొండవీడు ఫెస్ట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొండవీడు కోట ఖ్యాతి రాష్ట్రం నలుమూలలా వ్యాపించేలా వచ్చేనెల 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలు నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ మేరకు కొండవీడు ఫెస్ట్ నిర్వహణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి, నోడల్ అధికారిగా జిల్లా అటవీ శాఖ అధికారి జి.కృష్ణప్రియను నియమించారు. దీనిపై జిల్లా అధికారులతో నరసరావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. ఉత్సాహపూరిత వాతావరణంలో ఫెస్ట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకుల సంఖ్యకు తగిన విధంగా ఫుడ్ కోర్టులు, స్టాల్స్, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొండవీడు కోటకు ఫిరంగిపురం, నాదెండ్ల, వంకాయలపాడు నుండి రహదారులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. గత ఉత్సవాల్లో పర్యాటకులను ఆకర్షించిన హెలిరైడ్, బోటింగ్ వంటి కార్యక్రమాలకు అదనంగా కార్యక్రమాలు రూపొందించాలని ఈవెంట్ మేనేజర్‌ను ఆదేశించారు.

విశాఖకు తరలి వెళ్లిన కార్మికులు

ప్రజాశక్తి - మంగళగిరి

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు మంగళగిరి నుండి కార్మికులు శనివారం ప్రత్యేక బస్సులో శనివారం తరలివెళ్లారు. వాహనాన్ని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్మికుల హక్కులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాడి తీవ్రతరం చేసిందన్నారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఐద్వా నాయకులు బి.కోటేశ్వరి, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం.రాంబాబు, కె.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, కె.బుజ్జిబాబు, ఎం.సీతారామయ్య, ఎస్.వెంకటేష్, జె.బ్రాహ్మణి, పాల్గొన్నారు.

పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ పనులకు శంకుస్థాపనలో మంత్రులు చంద్రశేఖర్, నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మునిసిపల్ మంత్రి పి.నారాయణ అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు శనివారం సాయంత్రం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అడవితక్కెళ్లపాడు శిల్పారామం వద్ద జరిగిన సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ రూ.48 కోట్ల అంచనాలతో రూపొందించిన ఈ రహదారి 4.25 కిలో మీటర్ల వరకు వస్తుందన్నారు. గత ఐదేళ్లలో అనేక ప్రాజెక్టులను వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోకుండా మౌలిక సదుపాయాల కల్పనను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గుంటూరులో యూజిడి పథకాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం దాదాపు ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలులో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి మూడోదశ పనులకు శ్రీకారం చుట్టామని, గ్రామస్తులకు రూ.7 కోట్ల పరిహారం అందించామని చెప్పారు. నరసరావుపేట, సత్తెనపల్లి వాసులకు పేరేచెర్ల మీదుగా గోరంట్ల ద్వారా రాజధానికి వెళ్లేందుకు ఈ రహదారి ఉపయోగపడుతుందన్నారు. గుంటూరు నగరాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అనేక పథకాలు తెస్తున్నామని, అమృత్ పథకం ద్వారా రూ.625 కోట్లతో నీటి సమస్య పూర్తిగా తొలగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు బి.రామాంజనేయులు, గళ్లా మాధవి, నశీర్ అహ్మద్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

వర్సిటీ నుంచి పీఎఫ్ అధికారులు

రూ.4 కోట్లపైగా సీజ్?

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీఎఫ్ బకాయిల కింద ఉన్న డబ్బులు కొంత మొత్తాన్ని శనివారం పిఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వర్సిటీలోని మూడు ప్రధాన బ్యాంకుల ఖాతాలను స్తంభింప చేసిన పీఎఫ్ అధికారులు రూ.4కోట్లకుపైగా బకాయిలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వర్సిటీ పీఎఫ్ కింద రూ.6 కోట్ల పైగా బకాయి ఉండగా ఇందులో కొంతమేర శనివారం నాడు గుంటూరు పిఎఫ్ అధికారులు వచ్చి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వర్సిటీ బ్యాంక్ ఖాతాలను సీజ్ చేయాలని గతనెల 30న పీఎఫ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. వర్సిటీ ఖాతాలను సీట్ చేయడమే కాకుండా రూ.4కోట్లకుపైగా బకాయిలు స్వాధీనం చేసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా అధికారులు చెల్లించాల్సిన మొత్తంలో శనివారం రూ.4.70 కోట్లు డిడిల రూపంలో ఇపిఎఫ్ అధికారులకు అందించనట్లు సమాచారం.

10న ఆర్ఎంపి, పిఎంపిల రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించే రాష్ట్ర మహాసభకు ఆర్ఎంపీ, పీఎంపిలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఏపి మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి(ఐ) అండ్ పిఎంపి 213/84 నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజీ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఫెడరేషన్లు సంయుక్తంగా ఏర్పడిన జెఏసి ఆధ్వర్యంలో గుంటూరు ఆదిత్య హాస్పిటల్స్ ప్రాంగణంలో మహాసభ జరుగుతుందని, ప్రాథమిక వైద్యానికి గుర్తింపు కోసం 40 ఏళ్లకు పైబడి చేస్తున్న పోరాటానికి సాఫల్యం లభించే రోజు ఆసన్నమైందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖరరావు, నరసరావుపేట బాపట్ల ఎంపీలకు, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17మంది ఎమ్మెల్యేలు, డిఎం అండ్ హెచ్ఓలు, మాజీ ఎమ్మెల్సీ-జెఏసి గౌరవాధ్యక్షులు టిడి జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ ఏపిఎంపిఏ 213/84 సంఘం గౌరవ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస రావు హాజరవుతారని తెలిపారు. మహాసభకు వచ్చే ఆర్ఎంపి, పిఎంపిలు తెల్ల వస్త్రాలు వేసుకుని రావాలని కోరారు.

93వ సారి రక్తదానం

ప్రజాశక్తి - వినుకొండ

మానవ సేవాసమితి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ పివి సురేష్ బాబు 93వ సారి రక్తదానం చేశారు. గతంలో బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డును మాజీ రాష్ట్రపతి ప్రతిభ పాటిల్ నుండి సురేష్‌బాబు అందుకున్నారు. 2024లో ఢిల్లీలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నుండి డాక్టరేట్ స్వీకరించారు. ఆపద సమయంలో రక్తదానం చేయటమే కాకుండా అవసరమైన సమయంలో వారి స్నేహితులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనేకమంది చేత రక్తం ఇప్పించారు. కోవిడ్ సమయంలో ఎంతోమందికి సేవలందించడంతోపాటు చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించారని మానవ సేవ సమితి సంస్థ సభ్యులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రేపటి నుండి గ్రామ సభలు

ప్రజాశక్తి- క్రోసూరు : వికసిత్ భారత్, గ్యారంటీ ఫర్ రోజ్గార్, అజీవికా మిషన్‌పై మండలంలోని అన్ని గ్రామాల్లో సభలను సోమవారం నుండి నిర్వహిస్తామని ఎంపిడిఒ జి.రవికుమార్ తెలిపారు. చేపట్టాల్సిన పనులకు ఆమోదం కోసం ఈ సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

మాతృభాషపై ఆసక్తి పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ఇంటి నుంచే తెలుగు భాష పరిఢవిల్లాలని, పిల్లలకు మాతృభాష తెలుగును తల్లిదండ్రులు తప్పనిసరిగా నేర్పాలని, తెలుగు భాషపై అవగాహన పెంచాలని అన్నారు. పాఠశాలలో తెలుగును తప్పనిసరి చేయాలన్నారు. ప్రతి ఇంట్లో తెలుగు మాట్లాడటం తప్పని సరి చేయాలన్నారు. తెలుగు వారంతా ఐక్యంగా ఉండాలని, తెలుగు భాష, ప్రాంతం అభివృద్ధికి పాటుపడాలని విశ్వయోగి విశ్వంజీ పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాలు వేరు ఒకే మాటా ఒకే బాట అనే నినాదంతో పయనించాలన్నారు. సిబిఐ మాజీ జెడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ మాతృ భాషలో ప్రవీణ్యం ఉంటే ఏ దేశంలోనైనానా బతుక కలుగుతారని చెప్పారు. అనంతరం కార్యక్రమ ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్రరాజు, సాహితీవేత్త ఎస్‌వివిఎస్ లక్ష్మీనారాయణ, తానా అధ్యక్షులు తోటకూర ప్రసాద్ ప్రసంగించారు. తెలుగు తల్లి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

నేడు త్రిపుర గవర్నర్ రాక

మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి ఆదివారం రానున్నారు. సాయంత్రం 5 గంటలకు హాజరవుతారు. సోమవారం గోవా గవర్నర్ పి.అశోక్ గజపతి రాజు వస్తారని అధికారులు తెలిపారు.

పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

ఉనికికి ఢోకా లేదు.. ఔన్నత్యాన్ని కాపాడాలి..

(మొదటి పేజీ తరువాయి)

కోసం కృషి చేస్తున్న వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. నాట్యకారులు, జానపద కళాకారులు రచయితలు అందరి కృషివల్లే తెలుగు ఈ స్థాయిలో ఉందన్నారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా భాషకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని, సాంకేతిక అనుసరణ తెలుగు భాషకు ప్రజా జీవితంలో మరింత బలమైన స్థానాన్ని కల్పించాయని చెప్పారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారం లేకుండా భాషా పరిరక్షణకు కృషి జరగదని అన్నారు. భావి తరాల యువతకు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలియజేసి ఆసక్తిని పెంచాలన్నారు. ఇతర భాషలపై ఆసక్తి ఉన్నా తెలుగు భాషను కూడా సమానంగా ఆదరించాలన్నారు. అనంతరం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్, రిటైర్డు న్యాయమూర్తి ఆకుల శేషసాయి, ఎంపీ గోపీనాథ్, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్దన్‌రావు ప్రసంగించారు.

పూర్ణకుంభాల పురస్కారాల ప్రదానం

మరణించిన కవులు,కళాకారులు, సాహితీవేత్తలకు పూర్ణకుంభ పురస్కారాలు ప్రదానం చేశారు. కాసుల పురుషోత్తమకవి, జంధ్యాల పాపయ్య శాస్త్రి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి, పుల్లెల రామచంద్రుడు, ద్వారం వెంకట స్వామి నాయుడు, భాష్యం చిత్ర రంజన్, సామల సదాశివ, గద్దర్, అందెశ్రీ, వంగపండు ప్రసాదరావు, దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్, ఏడిద నాగేశ్వరరావు, కోట సచ్చిదానంద శాస్త్రి, వేటూరి సుందర రామమూర్తి, శ్రీనివాస్ దీక్షిత్, బుర్రా సుబ్రమణ్య శాస్త్రి, చల్లగుళ్ల నరసింహారావు, రాధా రమణగుప్త, ఆరుద్ర, టెంపోరావు, చెళ్లపిళ్ల సత్యం, తూమాటి దోణప్ప సంబంధించిన వారి వారసులు, కుటుంబ సభ్యులు పురస్కారాలు అందుకున్నారు. తెలుగు వెలుగులు ప్రసంగించి చేస్తున్న వివిధ రంగాలకు చెందిన రాధాకృష్ణంరాజు, యండమూరి వీరేంద్రనాథ్, నాగూర్‌బాబు, కన్యాకుమారి, బ్రహ్మానందం, కడిమళ్ళ వరప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ, కందిమళ్ళ సాంబశివరావు, నాయుడుగోపి, సత్యనారాయణ, గాజుల సత్యనారాయణకు పురస్కారాలు ప్రదానం చేశారు.

నేడు 75త్యాళ్లూరులో 'ప్రజల వద్దకు ప్రవీణ్'

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 తాళ్లూరు గ్రామంలో ఆదివారం ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ కార్యక్రమం జరుగుతుందని టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే వేదిక నుండి ఎమ్మెల్యే ప్రవీణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు భారీగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రేపటి నుండి వికసిత భారత్ గ్యారంటీ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ గ్రామ సభలు

ప్రజాశక్తి - రెంటచింతల

నిమండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం వికసిత భారత్ - గ్యారంటీ రోజ్గార్ ఆజీవిక మిషన్ (ఉపాధిహామీ పథకం) గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ స్వరూప రాణి శనివారం తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఈ పథకం ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభల నిర్వహణకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. కొత్త పథకంలోని కీలక నిబంధనలను ప్రజలకు తెలుపుతామని చెప్పారు. నీటి భద్రత, సంరక్షణ పనులు, గ్రామీణ మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు, జీవనోపాధికి మెరుగైన అభివృద్ధి పనులు, వాతావరణం మార్పుల వల్ల వచ్చే ప్రతికూలతలు, అనుకూలతలు, చట్టబద్ధ హక్కులపై సభల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.

పాఠశాలకు గంగినేని ఫౌండేషన్ కుర్చీలు

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్ఎస్పీ కాలనీలోని జడ్పీహెచ్ హైస్కూల్‌కు రూ.14 వేలతో సమకూర్చిన 20 కుర్చీలను గంగినేని ఫౌండేషన్ అధ్యక్షులు, త్రిపురాపురం డిసి చైర్మన్ గంగినేని రాఘవరావు అందించినట్లు హెచ్ఎం సి హెచ్. వీరప్పయ్య శనివారం తెలిపారు. రాఘవరావు మాట్లాడుతూ పాఠశాల నూతనంగా హైస్కూల్ అయిందని, పాఠశాలకు కుర్చీల అవసరం ఉందని పీడీ రాధాకృష్ణమూర్తి తన దృష్టికి తెచ్చిన వెంటనే ఏర్పాటు చేశామని అన్నారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి ద్వారా మంచి మెలుకువలు నేర్చుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. గతంలో కూడా ఈ పాఠశాలకు తాగునీరు అవసరం ఉందని తెలిసిన వెంటనే విద్యార్థులకు మూడు నెలలు తాగునీటిని ఏర్పాటు చేశానని అన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రైమరీపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.పద్మజ, ఎలీషా, ఎలిజబెత్‌రాణి, రాంబాబు, చంద్రశేఖర్, శాంతి, మల్లయ్య, గోవింద నాయక్, రామాంజనేయులు, కోటిరత్నం, గాయత్రి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

కుర్చీలను అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

చరిత్రను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ..

ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశంలో మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి - పెదకాకాని

ఒక జాతి గొప్పతనం ఆ జాతి చరిత్రపై ఆధారపడి ఉంటుందని, చరిత్ర సాక్ష్యాలైన శాసనాలు, శిల్పాలు, పత్రాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అవనిగడ్డ శాసనసభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయంలో శనివారం రెండురోజులపాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలని మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర పాత్రను మనం ఎప్పటికీ విస్మరించ కూడదని చరిత్ర తెలుసుకోవడం ద్వారా గతంలో జరిగిన తప్పులను మనం చేయకూడదన్న ఆలోచన వస్తుందని అన్నారు. హిస్టరీ కాంగ్రెస్ మహోత్తర చరిత్ర గల సంస్థ అని ఈ సమావేశాలు కొత్త ఆలోచనకు, కొత్త దృష్టికి నాంది అవుతుందని తెలిపారు. రాష్ట్రవిభజనల ద్వారా మన చరిత్ర చాలా నష్టపోయిందనీ ఆంధ్రపద్రేశ్ చరిత్రకు సంబంధించి తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న పురావస్తు వస్తువులు, శిల్పాలు, శాసనాలు, నాణేలు, తాళపత్ర గ్రంథాలు, రాత ప్రతులను మనం ఇప్పటికీ పూర్తి స్థాయిలో తెచ్చుకోలేకపోయామన్న అనేదన వ్యక్తం చేశారు. చరిత్ర పట్ల జాతిలో చైతన్యం వస్తే అభివృద్ధి దానంతట అదే జరుగుతుందని అన్నారు. సాంకేతిక, వైద్య విద్యాలయాలలో కూడా హిస్టరీ సబ్జెక్ట్ ఉండాలని అన్నారు. గూడూరులో నిర్వహించిన 47వ వార్షిక సమావేశాల లో సమర్పించిన పరిశోధనా పత్రాల సంపుటిని హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ, అధ్యక్షులు బి. కేశవనారాయణ, ప్రధాన కార్యదర్శి డా.మొవ్వా శ్రీనివాసరెడ్డిలతో కలసి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సమావేశాలకు హాజరైన 150 మంది చరిత్రపరిశోధకులు ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాల చరిత్ర విభాగాల కీలక ఉపన్యాసాలు మరియు చారిత్రక రచనా విధానం స్థానిక చరిత్ర విభాగాలపై పరిశోధనా పత్రాలను ఆచార్య పిసి వెంకటసుబ్బయ్య, ఈ.ఎస్.ఎమ్ ప్రసాద్,కె.గంగయ్య, బెల్లంకొండ రమేష్ చంద్రబాబు అధ్యక్షతన అందించారు. కేంద్ర విశ్వవిద్యాలయం హైదరాబాద్ హిస్టరీ అధ్యాపకురాలు ప్రొఫెసర్ అలోకా పరాశర్ శేస్ 6 నుండి 14వ శతాబ్దంలో జరిగిన గ్రామీణ సామాజిక, ఆర్థిక పరిణామాల గురించి మామిడిపూడి వెంకట రంగయ్య 22వ స్మారక ఉపన్యాసంతో తొలిరోజు సమావేశాలు ముగించారు. ఈ సందర్భంగా ఈశ్వర వరప్రసాద పరిషత్తు సహకారంతో కోకా విజయలక్ష్మి నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన తెలుగు ప్రశస్తి నృత్య రూపకం ఆహుతులను విశేషంగా అలరించింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జున రెడ్డి, హిస్టరీ కాంగ్రెస్ పూర్వ అధ్యక్షులు ఆచార్య ఏ.ఆర్,.రెడ్డి, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

పరిశోధనా పత్రాల సంపుటిని ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

విద్యార్థి వేధింపు.. విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - తెనాలి

కొత్త సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు నగదు కావాలంటూ బాలుడు వేధించడంతో బాలిక ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలుడితో ఇన్‌స్టాగ్రామ్ పరిచయం ప్రేమగా మారింది. బాలుడి ఖర్చులకు అప్పుడప్పుడు డబ్బులు ఇస్తుండేది. ఈ క్రమంలో గత నెల 31వ తేదీన తనకు రూ.2500 కావాలంటూ అతడు బాలికను ఒత్తిడి చేశాడు. తన వద్ద లేవని, అంత మొత్తం ఇవ్వలేనని బాలిక చెప్పడంతో, తాను చదువు మానేస్తానని, టీసీ తీసుకుని వెళ్లిపోతానంటూ మరింతగా వత్తిడి చేశాడు. దీంతో చేసేదిలేక బాలిక ఎలుకల మందు తిని ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. గమనించిన కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలించారు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు త్రీ టౌన్ పోలీసులు శనివారం బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి-తెనాలి :గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందులపేటకు చెందిన షేక్‌బాజి ఈ నెల 1వ తేదీన బోస్‌రోడ్డులోని ఓ లాడ్జిలో ఉన్న మిత్రుడి వద్దకు వెళ్లాడు. పై అంతస్తులో గది నుండి కిందకు వచ్చి, తిరిగి గదికి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బాధితుడి ఫిర్యాదు మేరకు ఒన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మురుగు శుద్ధి వాహనాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్రంలోని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు సమర్పించిన ప్రతిపాదనల ప్రకారం, న్యూఢిల్లీలోని ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి విడుదల చేసిన నిధుల ద్వారా, రాష్ట్రంలోని సఫాయి కర్మచారులకు 3000 లీటర్ల సామర్థ్యం గల మొత్తం 114 వాక్యూమ్ సక్షన్ మురుగు శుద్ధి వాహనములను సరఫరా చేసినట్లు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.గుంటూరు, పల్నాడు జిల్లాకు కేటాయిం చిన 10 మురుగుశుద్ధి వాహనాలు, నూతన లబ్దిదారులకు కేటాయించినట్లు చెప్పారు. ఒక వాహనం ధర రూ.31,67,326లు కాగా సబ్సిడీ రూ.14,16831.50లు అని తెలిపారు. 17,50,495.50లను నెలవారీగా వాయిదాల రూపంలో రూ.32,250లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కావున సఫాయి కర్మచారి వృత్తి వారు 5గురు సభ్యులు గ్రూపుగా ఏర్పడి సంబంధిత దరఖాస్తులను జనవరి 17 లోగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదంతో వాహనం మంజూరు చేయబడుతుందన్నారు. వివరములకు 9581035615 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కెఎల్‌యులో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కే.ఎల్. విశ్వవిద్యాలయంలో జనవరి 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్ 2026 కు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, అలాగే జాతీయ స్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడానికి ఈ టోర్నమెంట్ ఒక గొప్ప వేదికగా నిలవనుందని తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 128 అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు పాల్గొంటుండగా, సుమారు 896 మంది ప్రతిభావంతులైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ విశ్వవిద్యాలయాలను ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన క్రీడాకారులతో పాటు యువ ప్రతిభావంతులు కూడా ఈ టోర్నమెంట్‌లో పోటీ పడడం దక్షిణ భారత క్రీడా స్థాయిని మరింత పెంచుతుందని అన్నారు. అలాగే ఇటీవలే విజయవాడలో 10 ఏళ్ల తర్వాత నిర్వహించిన 87వ జాతీయ స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గురించి ప్రస్తావిస్తూ, సీనియర్ మహిళల సింగిల్స్ విభాగంలో సూర్య చరిష్మా స్వర్ణ పతకం సాధించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న శాప్ చైర్మన్, దేశంలోనే తొలిసారిగా వ్రాత పరీక్ష లేకుండా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం ప్రకారం నిర్వహించిన మెగా స్పోర్ట్స్ డీఎస్సీ ద్వారా 421 మంది అర్హత కలిగిన క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అలాగే అమరావతిలో అన్నీ క్రీడలను ఒకే చోట నిర్వహించేందుకు ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రదర్శనలతో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీ.వి. సింధుకు విశాఖపట్నంలో 3 ఎకరాలు, పుల్లేలా గోపీచంద్‌కు అమరావతిలో 12 ఎకరాలు, కిదాంబి శ్రీకాంత్‌కు తిరుపతిలో 5 ఎకరాలు బ్యాడ్మింటన్ అకాడెమీల నిర్మాణం కోసం భూమి కేటాయించామని తెలిపారు. బ్యాడ్మింటన్ క్రీడను గ్రామ స్థాయి నుంచే ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని అన్ని క్రీడా వికాస కేంద్రాలలో (కెవికెఎస్) బ్యాడ్మింటన్ మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండే విధంగా రూపకల్పన చేస్తున్నామని ఆయన వివరించారు. కేఎల్ యూనివర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ మాట్లాడుతూ యువతకు క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక శక్తిని పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిషా'త్మకమైన ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు. కెఎల్ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ తమ వర్శిటీలో ఉన్న క్రీడాకారులకు ఫీజు రాయితీతో పాటు పలు రకాల ప్రోత్సాహకాలు అందిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్ జాయింట్ సెక్రెటరీ పున్నయ్య చౌదరి, ఎన్టీఆర్ జిల్లా క్రీడా అభివ ద్ధి అధికారి కె కోటేశ్వర రావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రజాశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కెఎల్ క్రీడల డైరెక్టర్, సౌత్ జోన్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ కె.హరికిషోర్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ ఆడుతున్న చైర్మన్ రవి నాయుడు

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌కు 46 అర్జీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి లోని రాయపూడి సి ఆర్‌డిఎ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో అధికారులకు 46 అర్జీలు అందాయి. భూ వ్యవహారాలకు సంబం ధించి 43 అర్జీలు, కార్యాలయ నిర్వహణ 1సామాజిక అభివద్ధి 1,సామాజిక అభివద్ధి (ఇంజినీ రింగ్) విభాగానికి 1 చొప్పున రైతులు,ఇతరుల నుంచి అర్జీలు అందాయని సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబు చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కమీషనర్ చెప్పారు.ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం గం 1 వరకు నిర్వహించే గ్రీవెన్స్ ను రాజధాని గ్రామాల్లోని రైతులు,ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ల్యాండ్స్ క్యాపిటల్ సిటీ)వసంత రాయుడు,చీఫ్ ఇంజినీర్ జి. వెంకటేశ్వర రావు, జీఆర్ఎం నోడల్ అధికారి పి జయశ్రీ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు ఎం శేషిరెడ్డి, కెఎస్. భాగ్యరేఖ,పి. పద్మావతి, ఎ జి చిన్నికష్ణ, జి. రవీందర్, జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్ విభాగం) వి డేవిడ్ రాజు,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్.ఏ)ఎస్. రవీంద్ర ప్రసాద్,జోనల్ జాయింట్ డైరెక్టర్ (డెవలప్‌మెంట్ ప్రమోషన్) మధుసూధన రావు, తహసీల్దార్ ఎస్. రవీంద్ర ప్రసాద్,ఎడి సర్వే (ఇన్‌చార్జ్), డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్.ఎ) పాల్గొన్నారు.

రాయపూడి సి ఆర్ డి ఎ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహణ

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ అయిన అమర్ చంద్ శాఖమూరి S/o (లెట్) శాఖమూరి లింగరావు డోర్ నెం.2-39-16/2 శాఖమూరి వారి వీధి, బుర్రిపాలెం రోడ్: తెనాలి గారి సంజాషి పోంది ఇచ్చిన ప్రకటన నాకు గతంలో అనగా 14-అక్టోబరు నెల-2009 తేదిన నా తండ్రి గారు అయిన లింగరావు ద్వారా దాఖలు పోందిన దస్తావేజు నెంబరు 3013/2009 క్రోసూరు సబ్ రిజిస్టార్ కాబడినది. 02-01-2026న నేను ప్రసుత్తం నివాసం ఉంటున్న తెనాలి పట్టణము నుండి నా పూర్వవీకులు స్వగ్రామైన తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామునికి తీసుకొని వెల్లి అక్కడ ఉన్న భారతీయ స్టేట్ బ్యాంక్ లో తాకట్టు పెట్టి ప్రయత్నములో పై నెంబరు గల దస్తావేజు పోయినది. దయచేసి ఏవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్సుకి తెలియజేయగలరు.

ఇట్లు
అవుల భాను ప్రకాష్
ఆడిశెట్టి వెంకటేశ్వరావు
అడ్వకేట్స్, తెనాలి.
సెల్ నెం:9441525944.

శాఖమూరి అమర్ చంద్
సెల్ నెం:8885040567

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సినియర్ డివిజన్), పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
Debtor I.P.No.50/2022

బిట్వీన్ :
కొల్లి కోటేశ్వరరావు ...పిటిషనరు
మరియు
HDFC Bank మరియు 132 వగైరాలు ...రెస్పాండెంట్లు

పై నెంబరు గ్రంథమును పిటీషనరు, రెస్పాండెంట్లు పై తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పైకోర్టులో దాఖలు చేసినారు. దానిపై 117వ రెస్పాండెంటు అయిన
R.117 : సువిధ ఏజన్సీస్, రిప్రజంటెడ్ బై ప్రొప్రయిటర్, డోరునెం. 2-6/2, చినగారిలపాడు గ్రామము, మెయిన్‌రోడ్, కారలపూడి మండలం, గుంటూరు జిల్లా.

అను వారికి ఏ విధమైన అభ్యంతరములు ఉన్నఎడల ది.20-1-2026వ తేదీన ఉదయం 10 గంటల 30 ని॥లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ వెలగపూడి వెంకటేశ్వరరావు, న్యాయవాది
లక్ష్మీసాయి టవర్స్, శాంతినగర్,
ఏలూరు రోడ్‌నెం.12, ఏలూరు-7
తేది.31-12-2025 సెల్: 9849669124

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT GUNTUR, GUNTUR DISTRICT
DISPUTE No. 45/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited., Tenali Branch, Rep by it's: Legal Manager cum GPA Holder .... Disputant
And
Akkala Sridevi and others ... Opponents
OP3.Karumanchi Satya Devi, S/o K.Abraham, Cristion, aged 50 years, Employee w/as S.G.T. M.P.P.School, Kolakaluru, Tenali Guntur District. And R/o D.No 4-16-149/A, 1ST Line Opp. Annadhana Satram, Bharath pet, Guntur Guntur District.

Whereas the Plaintiff/disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 3,45,261/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 27.01.2026 at O/o District Registrar, Guntur, 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 09th day of December -2025.

DEPUTY REGISTRAR OF CHITS, GUNTUR

పల్నాడు జిల్లాలో 90 వేలకుపైగా పాస్‌పుస్తకాలు

ప్రజాశక్తి వినుకొండ

- నిషేధిత భూముల జాబితా నుండి 5 కేటగిరీల భూముల తొలగింపు : చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు
- ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకుంటాం : కలెక్టర్

రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ రైతులకు పండుగలా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని నీల గంగవరం గ్రామంలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జీవీ ఆంజనేయులుతోపాటు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జిడిసిసిబి) ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డీవో మధులత హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చీఫ్‌విప్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకున్న చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం చేతకాని జగన్ ప్రభుత్వంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి ల్యాండ్ గ్రాఫి యాక్ట్ తెచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22-ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను జాబితాల నుంచి తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని చెప్పారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులను ఆదుకోవడమే చంద్రబాబు పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. అన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసి భూ వివాదాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఐదు కేటగిరీల తొలగింపుతో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. దీనిద్వారా పల్నాడు జిల్లాలో 90 వేలకుపైగా రైతులకు, వినుకొండ నియోజకవర్గంలో 39600 మందికి, వినుకొండ మండలంలో 6775 మందికి రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 1906 తరువాత రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రెవెన్యూ సర్వే నిర్వహిస్తుందని, సర్వేలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. అనంతరం రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జీవీ ఆంజనేయులు, కలెక్టర్ కృతికా శుక్లా పంపిణీ చేశారు.

పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్

2085 పాసు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

భూ రీ సర్వే ద్వారా భూ వివాదాలకు పరిష్కారం చూపుతూ నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ప్రభుత్వం అందిస్తుందని తహశీల్దార్ ఎ.నళిని అన్నారు. మండలంలోని గుండెపల్లి గ్రామానికి 348, చిట్టాపురం గ్రామానికి 945, వనికుంట గ్రామానికి 792 మొత్తంగా మూడు గ్రామాల్లో 2085 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. శనివారం రెవిన్యూ అధికారులు గుండెపల్లిలో గ్రామసభను నిర్వహించారు. అనంతరం నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు సర్పంచ్ కాసరగడ్డ మల్లికార్జునరావు, తహశీల్ధార్ పంపిణీ చేశారు. చిట్టాపురం గ్రామంలో సర్పంచి గోనుగుంట్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వడ్లమూడి రాఘవయ్య అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, వీఆర్వోలు షేక్ నబి, అశోక్ పాల్గొన్నారు.

రేపటి నుండి వారాబందీ అమలు

ప్రజాశక్తి-ఈపూరు

తాగునీటి అవసరాలు, చివరి పొలాలకు నీరు చేరేలా కుడి ప్రధాన కాల్వకు సోమవారం నుండి వారాబందీ అమలు చేస్తూ నాగార్జునసాగర్ జవహర్ కెనాల్ పర్యవేక్షక ఇంజినీరు పి.వెంకటరత్నం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పల్నాడు జిల్లాలోని నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాల్వ కింద ఉన్న ఆయకట్టు ప్రాంతానికి సంబంధించిన ఇరిగేషన్ అడ్వైజర్ బోర్డు గతనెల 23న నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని మాచర్ల, సత్తెనపల్లి, లింగంగుంట్ల, వినుకొండ డివిజన్లో గణనీయమైన స్థాయిలో సాగైనా పైర్లను రక్షించేందుకు మార్చి చివరి వరకు నీటి సరఫరా అత్యవసరమని, సమర్థవంతమైన నీటి నియంత్రణతో నీటి వృథాను అరికట్టి సాగునీటి సరఫరా చేయుటకు తొమ్మిది రోజులు పూర్తిస్థాయి నీటి విడుదల, ఆరు రోజులు పాక్షిక నీటి సరఫరా విధానం అమలుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో గెస్ట్ ఫ్యాకల్టి పోస్టుకు ధరఖాస్తు ఆహ్వానం

ప్రజాశక్తి - దుర్గి

మండల కేంద్రమైన దుర్గిలోని పిఎంశ్రీ ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టి పోస్టు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ ఎం.రహమాన్ శనివారం తెలిపారు. మోడల్ స్కూల్ నందు పిజిటి జువాలజీపోస్ట్ ఖాళీగా ఉన్నదని, బిఎడ్ చేసిన వారి నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు సోమవారం ఉదయం 10 గంటలకు దుర్గి ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ రెండుసెట్లు జీరాక్స్ కాపీలు తీసుకొని హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారు నెలకు రూ.12 వేల జీతంతో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

రేపటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో సోమవారం నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జూనియర్ కాలేజీ, ఆర్‌సిఎం ఎలిమెంటరీ స్కూల్, ఎంపిపిఎస్ ఆజాద్ నగర్ స్కూల్ నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ ఆప్ డేట్ వరకు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రజల గొంతుకగా నిలుస్తూ, కార్మిక, కర్షక, శ్రమజీవుల పక్షాన నిలిచేది ప్రజాశక్తి పత్రికని. విలువలతో కూడిన వార్తలను అందిస్తుందని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవిందు బాలస్వామి అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రజాశక్తి 2026 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శ్రమజీవుల కష్టాలను, కన్నీళ్లను, సమాజానికి తెలియజేసే ప్రజల పత్రిక ప్రజాశక్తి అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శేషసాయి, ఫాతిమా మర్రెడ్డి, పాపారావు, శౌరయ్య, టి.శ్రీనివాసరావు, అనిల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎలమంద, సురేష్ నాగూర్‌బీ పాల్గొన్నారు.

చెడు అలవాట్లు లేకున్నా అనారోగ్యాలు అందుకే..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణపై నరసరావుపేటలోని కోర్టు ఆవరణలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన సీనియర్ సివిల్ న్యాయ అధికారి కె.మధుస్వామి మాట్లాడుతూ గాలి, నీరు, ఆహారం పూర్తిగా కలుషితమయ్యాయని, నీటి పరిరక్షణకు, స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ప్రజలకు అనారోగ్యకరమైన అలవాట్లు లేమీ లేకున్నా పర్యావరణ కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ సురక్షితమైన పర్యావరణం కోసం సహకరించాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణలో న్యాయధికారులు, న్యాయవాదులు, పోలీసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయధికారులు ఆర్.ఆశీర్వాదం పాల్, ఎ.సలోమి, న్యాయవాద సంఘ అధ్యక్షులు జీవి సుబ్బారావు, కార్యదర్శి ప్రసాద్, వన్‌టౌన్ సిఐ షేక్ టి ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ, ఎపిపి గుండాల సురేష్ బాబు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిషేధ చట్టంపై సదస్సు

బాల్య వివాహ నిషేధ చట్టంపై నరసరావుపేటలోని చంద్రబాబు నాయుడు కాలనీ సచివాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పిఒ ప్రశాంతి మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి బావి భారత పౌరులన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం అంటే వారి భవిష్యత్తును ఆరోగ్యాన్ని పాడు చేయడమేనని అన్నారు. బాల్య వివాహం ఒక సామాజిక నేరమని, దీన్ని అరికట్టడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం నేరమన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన తల్లి, బిడ్డల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పెళ్లి కారణంగా బాలికలు చదువుకు దూరం అవుతున్నారని, వారి కలలు కలలుగానే మిగిలిపోతున్నాయని చెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే చైల్డ్ లైన్ నంబర్ 1098 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్యానెల్ న్యాయవాదులు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంతోష్ కుమార్, టూటౌన్ ఎఎస్ఐ, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, చంద్రబాబు నాయుడు కాలనీలోని అంగన్వాడి వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి పట్టణంలోని సబ్ జైలును సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం సందర్శించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. ముద్దాయిలకు అందుతున్న ఆహారం, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకొన్నారు. ముద్దాల కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ జీవితం సత్ ప్రవర్తనతో, నేర రహిత జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి.ఎల్.కోటేశ్వరరావు, సబ్‌జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నం పాల్గొన్నారు.

10, 11 తేదీలోల ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : స్థానిక ఫ్లైటెక్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలకు ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నాగార్జున సాగర్, విజయపురిసౌత్‌లోని ఫ్లైటెక్ ఏవియేషన్ అకాడమీ ఎమ్‌డి కెప్టెన్ మమత శనివారం తెలిపారు. విజయపురిసౌత్‌లోని ఏపీఆర్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించే ఈ పోటీల్లో మాచర్ల నియోజకవర్గ మహిళలందరూ పాల్గొనాలని కోరారు. ప్రతి పోటీలో ముగ్గురు విజేతలకు ప్రధాన బహుమతులతో పాటు, ప్రతీ మహిళకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాల కోసం 9652388513, 9392843080 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

వరిలో ఎకరాకు 36 బస్తాల దిగుబడి

ప్రజాశక్తి-ఈపూరు

ఖరీఫ్ సీజన్ వరి బిపిటి (5204) రకం ఎకరాకు 36.40 బస్తాల దిగుబడి వచ్చినట్లు పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు శనివారం తెలిపారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో రైతు సిరిగిరి శ్రీనివాసరెడ్డి వరి పొలంలో శనివారం పంటకోత ప్రయోగం చేపట్టారు. 25 చదరపు మీటర్లలో పంటకోత కోసి నూర్పిడి చేసి కాటావేయగా 16.350 కేజీలు దిగుబడి వచ్చిందని, దాని ప్రకారం ఎకరాకు 36.40 బస్తాల దిగుబడి అధికారులు అంచనా వేశారు. అనంతరం వ్యవసాయాధికారులు మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు ప్రారంభమైందని రైతులు పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పంట అమ్ముకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల పరిహారం పొందటానికి, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు దరఖాస్తు చేసుకోవడానికి పంట నమోదు తప్పనిసరని చెప్పారు. పంటలపై రైతులు విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడరాదన్నారు. ఫార్మర్ యాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు, మండల గణాంక అధికారి నాగశ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారిని ఎం.సునీత, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు

రాజధానిలో జరీబు భూములను పరిశీలించిన అధికారుల బృందం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో జరీబు భూములను మెట్ట భూములుగా పరిగణించడాన్ని నిరసిస్తూ రైతులు తమకు న్యాయం చేయాలని చాలా కాలంగా వేడుకుంటున్నారు. ఇటీవల రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన త్రీమెన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వం ఈ అంశం పై రాష్ట్ర స్థాయి అధికారులతో కూడిన బృందాన్ని నియమించింది. బృందం సభ్యులు శనివారం రాజధానిలోని బోరుపాలెం, అబ్బరాజు పాలెం లో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారు. సర్వే నెంబర్ ఆధారంగా రైతులను పిలిచి భూమి యొక్క స్థితిగతుల గురించి ఆరాతీశారు. 2014లో పొలంలో బోర్లు, విద్యుత్ బిల్లులు ఉన్నాయా లేవా.. ఏఏ పంటలు సాగు చేశారు లాంటి విషయాలపై ఆరా తీశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రైతులతో సమావేశమవుతారని చెప్పి వెళ్లిపోయారు. కార్యక్రమంలో భూగర్భ జలవనరుల విభాగం జాయింట్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ అధికారి ఎం వెంకటేశ్వర్లు, సిసిఎల్ డి ఎ సర్వే విభాగం జాయింట్ డైరెక్టర్ కెజియా, వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ శ్రీధర్ బృందంలో ఉన్నారు. సమస్య ఏమిటి..? నిరాజధాని నిర్మాణానికి 2014 -19లో భూ సమీకరణలో భూములిచ్చే సమయంలో జరీబు భూముల అంశం ముందుకొచ్చింది. కృష్ణానది తీర ప్రాంత గ్రామాల్లోని భూములు విలువ కలిగిన జరీబు భూములని, ఏడాదికి మూడు పంటలు పండుతాయని, నీటి లభ్యత పుష్కలంగా ఉంటుందని.. తమకు మెట్ట భూముల మాదిరి కాకుండా ప్యాకేజీ పెంచి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో కృష్ణా తీరంలోని వెంకటపాలెం, తాళ్లాయపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, రాయపూడి, అబ్బరాజుపాలెం, బోరుపాలెం గ్రామాలలో భూములను జరీబు భూములుగా నిర్ధారించేందుకు ప్రభుత్వం అప్పట్లోనూ వివిధ శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. జరీబుభూముల నిర్ధారణకు కొన్ని అంశాలను ప్రామాణికంగా తీసుకుంది. భూములు కృష్ణానదికి సమీపంలో ఉండడం, ఏడాదికి మూడు పంటలు పండటం, 20 - 30 అడుగులలో నీటి లభ్యత, చేలల్లో బోర్లు ఉండడం లాంటివి ప్రామాణికంగా తీసుకొని సుమారు 6 వేల ఎకరాలను సర్వే చేసి జరీబు భూములను నిర్ధారించింది. జరీబు భూముల ప్యాకేజీని ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు కౌలు రూ.30వేలు, నివాస ప్లాట్లు 1000 గజాలు, వాణిజ్య ప్లాట్లు 250 గజాలు ఇచ్చింది. జరీబు భూములకు కౌలు రూ 50 వేలు, నివాస ప్లాట్లు 1000 గజాలు, వాణిజ్య ప్లాట్లు 450 గజాలు ఇచ్చింది. కొన్ని ఏళ్ళు జరీబు భూములకు ఇచ్చే కౌలు రూ 50 వేలు ఇచ్చి ఆ తరువాత జరీబు కాదంటూ మెట్ట భూములకు ఇచ్చే విధంగా ఎకరాకు కౌలు రూ 30 వేలు అనడంతో రైతులు మండిపడుతున్నారు. బోరుపాలెం, అబ్బరాజు పాలెం, రాయపూడిలో సుమారు 150 ఎకరాల జరీబు భూములను మెట్ట భూములుగా చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. జరీబు భూముల నిర్ధారణలో తమకు అన్యాయం జరిగిందని ఆయా గ్రామాల రైతులు ఆందోళనలు చేపట్టారు. అనేక రూపాలలో నిరసనలు తెలిపారు. నిమ్మ తోటలను జరీబుగా పరిగణించి ఎకరాకు రూ లక్ష పరిహారం చెల్లించి, కౌలు 50వేలు ఇవ్వడంతో పాటు జరీబు భూములకు ఇచ్చే ప్యాకేజీ ఇచ్చి తరువాత జరీబు కాదు.. మెట్ట భూములంటూ అధికారులు చెప్పడం అన్యాయమని అంటున్నారు. దీంతో ప్రభుత్వం ఎట్టకేలకు ఈ అంశంపై వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర స్థాయి బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు బోరుపాలెం,అబ్బరాజు పాలెంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.

అబ్బరాజుపాలెంలో భూములను పరిశీలిస్తున్న అధికారుల బృందం

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

104 ఉద్యోగులకు బకాయి వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు పేస్లిప్‌లు ఇవ్వాలని, యాజమాన్య వేధింపులు ఆపాలని 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్య లపై రూపొందించిన పోస్టర్లను శనివారం జిల్లావ్యాప్తంగా పిహెచ్‌సిలలో అంటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తూ ప్రజా సంజీవనిగా పేరుతెచ్చుకున్నప్పటికీ సిబ్బంది మాత్రం సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. గతంలో 104ను నిర్వహించిన అరబిందో కంపెనీ నుండి రావాల్సిన బకాయిలు, గ్రాట్యుటీ, ఎర్న్‌లీవ్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత నిర్వహణ భాద్యతల్లో ఉన్న భవ్య యాజమాన్యం పోరాటం ప్రారంభించాక నియామ కపత్రాలు ఇచ్చారని, ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలన్నారు. సమస్యలపై యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల రాంబాబుకు ఇచ్చిన షోకాజు నోటీసులను వెనక్కి తీసుకోవాలన్నారు. చట్ట ప్రకారం క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు ఏడుకొండలు, సాయి, హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజేశ్వరరావు

బి హెచ్ కాలెజీ లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న ఐద్వా నాయకులు, విద్యార్థులు

నేడు విశాఖలో కార్మిక ర్యాలీ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా జనవరి 4వ తారీఖున మహాసభలు ముగింపుగా కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రత్తిపాడులోని ఆటో స్టాండ్ నందు అఖిల భారత మహాసభ చలో విశాఖ పోస్టర్‌లు ఆవిష్కరించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ మహాసభ ముగింపుగా విశాఖపట్నం మహా నగరంలో జరుగు కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కె జ్యోతి, నాయకులు పి ధనలక్ష్మి, గాలి నాగరాజు, కే కుమార్, మార్కు, దిలీప్, శ్రీకాంత్, రాజా పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు కృషి చేసిన యోధురాలు సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-గుంటూరు

భారత సమాజంలో అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం కృషి చేసిన మొట్టదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం అని జిఎస్‌టి పూర్వ అసిస్టెంట్ కమిషనర్ బి.రాజేశ్వరరావు అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలెజిలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యకోసం స్వయంగా 50 విద్యాసంస్థలు స్థాపించారని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు మద్దతుగా నాటి సామాజిక కట్టుబాట్ల మధ్య పోరాడిన యోధురాలని అన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా విద్యా దినోత్సవంగా జరుపుకుంటుందని, భారత ప్రభుత్వం జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించాలని కోరారు. మానవత సంస్థ సెక్రెటరీ కె.సతీష్ మాట్లాడుతూ సావిత్రిబాలి పూలే స్ఫూర్తితో సమాజ మార్పునకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జీవితంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు వాసు బాబు, నిర్మలరాణి, కిరణ్మయి, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాలు ఐద్వా ఆధ్వర్యంలో బ్రాడీపేట సంఘ కార్యాలయంలో, పాతగుంటూరు, ఎస్సీ హాస్టల్, బండ్లమూడి హనుమాయమ్మ హైస్కూల్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వాజిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల మహిళలు చదువుకోవాలని ఎందరికో చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని పాఠశాలలు ఏర్పాటుచేసిన ధీశాలి అని అన్నారు. చదువుతోపాటు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ పురుషా ధిక్యత సమాజం మహిళలను వెనక్కి లాగే ప్రయత్నం చేస్తుందని అన్నారు.మహిళల పై నిత్యం ట్రోలింగ్, డిజిటల్ వేధింపులు పెరిగాయని, కట్టుకునే బట్టలపై కూడా ఆంక్షలు విధించడం, విమర్శలు చేయడం జరుగుతుందన్నారు. చట్టసభల్లో మహిళల శాతం తక్కువగా ఉండటం వల్ల మహిళల సమస్యలని చర్చకు రావట్లేదు అన్నారు. స్త్రీ పురుషులు ఇద్దరి సమానత్వం ద్వారానే సమాజం ముందుకెళుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు కే. పద్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్ పద్మ, కె.అనురాధ, ఆర్.స్వాతి, వివిధ సంఘాల నాయకులు వై. నేతాజీ, పాశంరామారావు, ఈ .అప్పారావు, ముత్యాలరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

గుంటూరు సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షులు కె పద్మ

ప్రజాశక్తి - పెదనందిపాడు

సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా ఆదివారం నిర్వహించే భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు పెదనందిపాడు, కాకుమాను మండల కమిటీల ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాతా, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆటో ప్రచార జాతాలో భాగంగా పెదనందిపాడు మండలంలో పెదనందిపాడు, నాగులపాడు, పమిడివారిపాలెం, పుసులూరు, కట్రపాడు, గోగులమూడి, రావిపాడు, జి జి పాలెం, ఏబీ పాలెం, వరగాని, పాలపర్రు, అన్నవరం, ఉప్పలపాడు, జరుగులవారి పాలెం, రాజుపాలెం కాకుమాను మండలంలోని కొమ్మూరు, గార్లపాడు, పెద్దివారిపాలెం, కొండపాటూరు, కాకుమాను, బి కే పాలెం తదితర గ్రామాలలో కరపత్రాలు పంచుతూ మైక్ ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభ లో కార్మికులు, ఉద్యోగులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు కొత్త వెంకటశివరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కర్లపూడి ప్రసాదు, షేక్ బాజీ పాల్గొన్నారు.

తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన కుమార్తె

ప్రజాశక్తి- తాడేపల్లి

కుమార్తె కుమారుడై తండ్రికి అంతిమ సంస్కారం నిర్వహించి రుణం తీర్చుకుంది. తాడేపల్లి పట్టణంలోని కొత్తూరు సెంటర్లో నివాసం ఉంటున్న బుర్ర ముక్కు పోతురాజు రెడ్డి (53) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు శనివారం విజయవాడ స్వర్గపురి లో నిర్వహించారు. పోతురాజు రెడ్డికి కుమారులు లేకపోవడంతో ఉన్న ఒక్కగా నొక్క కుమార్తె, దు'ఖాన్ని దిగమించుకొని తండ్రి అంత్యక్రియలు నిర్వహించింది.

ఎం.బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...

ప్రజాశక్తి - మంగళగిరి

తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన దీక్ష శనివారం నాటికి 16 రోజు జరిగిది. కార్మిక సంఘం నాయకులు ఆర్ శ్రీనివాసరాజు మాటా ్లడుతూ ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు, కార్మికులు ఎంబి జయమ్మ, పార్వతి, రజిని, శివమ్మ, ఆనంద్, సాంబయ్య, జ్యోతి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పార్కును పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రఫాని

చిన్న పార్క్‌ను ఏర్పాటు చేయించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 12వ వార్డు తూర్పు మాలపల్లిలో ఉన్న చిన్న పార్క్ నిరుపయోగంగా ఉన్నందున వార్డు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మరియు చంద్రమౌళి పెద్ద పార్క్ నందు వాష్ రూమ్లు ఏర్పాటు చేయుటకు అవార్డులోని డ్రైనేజ్ మరియు రోడ్లను పరిశీలించి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు గట్టుపల్లి మాణిక్యరావు,గేరా.రాము, కొప్పుల రాంబాబు, యెహోషువ, గట్టుపల్లి. వినయ్, తెలగతోటి.ఆంతోని మరియు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

మూలస్తంభాలు టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపికి కార్యకర్తలు మూలస్తంభాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి రఘురామ్ నగర్ టిడిపి ప్రజావేదికలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా 84మంది క్లస్టర్ యూనిట్ , బూత్ కన్వీనర్ లకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రసంశా పత్రాలు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ.రాజకీయపార్టీకి లేనంతగా కార్యకర్తల బలం టిడిపికి ఉందన్నారు.స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ డబ్బాలను పరిశీలిస్తున్న కమీషనర్

వాటర్ ప్లాంట్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కేబీ రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం నాడు వాటర్ ప్లాంట్ల ను మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సక్రమంగా నిర్వహించని ఆర్వో ప్లాంట్ల నిర్వాహికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజ లకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడటానికి మరియు నిబంధనలు పాటించని ప్లాంట్లను మూసి వేయటానికి చర్యలు తీసుకోవడం తీసుకుంటామని తెలిపారు. ప్లాంట్ల నిర్వహణకు సంబంధించిన అనుమతులు, ఐ.ఎస్.ఐ మార్క్ వంటివి ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్లాంట్ల యజమానులకు నోటీసులు ఇవ్వా లని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తనికిలలో ఇంజనింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు శనివారం జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవిబగ్ చేయరాదన్నారు మణిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఆఫీస్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు ,డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది, కండక్టర్లు పాల్గొన్నారు.

మాచర్లలో, చిలకలూరిపేటలో, క్రోసూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని హౌసింగ్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి హౌసింగ్ ఏఇ మరియదాసు, వర్క్ఇన్స్పెక్టర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఇ మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి సావిత్రీబాయి పూలే కృషా చేశారన్నారు. కార్యక్రమంలో వర్క్ఇన్స్పెక్టరు తేజ. అలీ. ఎలిసమ్మ, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుర్గి

నిమొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయనీ సావిత్రి బాయి పూలే 195వ జయంతిని పురస్కరిం చుకొని మండలంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. దుర్గి లోని ఎస్సీ కాలని యం.పి.పి.స్పెషల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ బెంజిమెన్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం కోటయ్య మాస్టర్, యేచూరి రమేష్ బాబు, సిఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పోలిరెడ్డి పాలెంలో ఆమె శనివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు మాట్లాడారు. నిర్బంధాలను ఎదుర్కొని వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఏకైక మహి ళా సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.ఆదిలక్ష్మి కె.అరుణ సిహెచ్నవ్యశ్రీ డైట్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గార్డ్స్ సొసైటీ ఆధ్వర్యంలో..

స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం ఆ సంస్థ కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ బాలిక విద్యా కోసం సావిత్రి బాయి చేసిన కృషి గురించి వివరించారు. జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన నేనూ.. సావిత్రిబాయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జెవివి ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా. దార్ల బుజ్జిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముక్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆ రోగ్య శాఖ కార్యాలయ ప్రోగ్రాం ఆఫీ సర్ పి.వినయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సాహితీ విమర్శకులు, సుబ్బారావు, రిటైడ్ ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణ, మాజీ ఏజిపిదా సరి చిట్టిబాబు, న్యాయవాది ఇన గంటి నాగరాజు, డా.విన్సెంట్ పాల్, బత్తుల విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

గడియార స్తంభం సెంటర్‌లో..

సావిత్రిబాయి పూలే 195వజయంతి సందరరేగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఉన్నటువంటి జ్యోతి రావు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రము ఖులు సావిత్రిబాయి ఫులే ఆనాడు మహిళలకు నేర్పిన విద్య తదితర విషయాలు మాట్లాడారు. ఈ కార్య క్రమంలో జ్యోతి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు చిలకలూ రిపేట నియోజకవర్గ జ్యోతి సేవా సంఘ అధ్యక్షులు నిడమానూరు వెంకట్, దామర్ల మనోహర్, నిడమానూరు హనుమంతరావు, కొండవీటి ఆంజనేయులు టీచర్స్ ఫెడరేషన్ పోటు శ్రీనివాసరావు బ్రిలియంట్ స్కూల్ మాస్టారు శ్రీనివాసరావు, విద్యార్థులు ఎల్ఐసి ఏజెంట్ మునేశ్వరరావు గుంజి పద్మ, అద్దంకి వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిభా గాంధీ విద్యాలయంలో

ప్రజాశక్తి- క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎస్‌టి, ఎస్‌టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు, పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు, విద్యాలయం ప్రిన్సిపాల్ సిహెచ్.ఇందిరా ప్రియదర్శిని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మేరీ కుమారి. బి.అనూష. శేషలత. శ్రీలక్ష్మి. సిహెచ్ అనూష, కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగినవి. హై స్కూల్ లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీకృష, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దుగ్గి బాబురావు, మహిళా ఉపాధ్యాయులు బి.తులసి సౌజన్య, టి.సామ్రాజ్యం, కె.స్వరాజ్యంలను ఘనంగా సత్కరించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.జ్యోతి అరుణాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా కార్యదర్శి పార్వతి మాట్లాడుతూ ఆదర్శ వనిత సావిత్రిబాయి పూలే అని కొనిడారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల, మాచవరం మండలాల మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసీం పీరా, జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు, విజయసారథి, సౌహార్ద రాష్ట్ర కౌన్సిలర్ షేక్ జమాల్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా క్రోసూరు మండలం అనంతవరం గ్రామం ఎంపీపీ స్కూల్ లో మోడల్ బాలల పార్లమెంటు విద్యార్థిని విద్యార్థులు మహిళా టీచర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె బాజిత్ అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళా టీచర్లు శౌరీలు, అనిత, ఉదయభాను, అనూషలను బాలల పార్లమెంటు విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మహిళలు విద్య అభ్యసించడం వల్ల దేశ పురోగతి సాధించవచ్చునని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ తెలిపారు. శనివారం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలదండ వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనారు.

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సామాజిక రుగ్మతలపై సమరభేరిమోగించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణం రాజు అన్నారు. రొంపిచర్ల జిల్లా పరిషత్ హైస్కూలు లో, సంతగుడిపాడు కెజిబివి లో శనివారం సావిత్రి భాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణంరాజు, మస్తాన్ వలి, వేమలయ్య, శివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

రాష్ట్రాన్ని పెట్టుబడుల ప్రదేశ్‌గా మార్చిన చంద్రబాబు : ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నవ్యాంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా, సన్ రైజ్ స్టేట్ ను ఇన్వెస్ట్మెంట్స్, ఎంప్లాయ్ మెంట్ కు కేరాఫ్ గా మార్చిన ఘనత చంద్రబాబు, లోకేశ్ లదేనని స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. పందారిపురంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇద్దరి నిర్విరామ కృషి వల్లే ఏఐ టెక్నాలజీ, క్వాంటమ్ ఆవిష్కరణలతో పాటు, ఐటీ ఇతర రంగాల దేశియ పెట్టుబ డుల ఆకర్షణలో ఏపీ దేశంలో మేటిగా నిలిచిందన్నారు. 9 నెలల్లో (2025 ఏప్రియల్ -డిసెంబర్) 25.3శాతం పెట్టుబడుల వాటా జాతీయ పారిశ్రామిక అధ్యాయానికే గొప్ప మైలురాయని అన్నారు. 25 ప్రధాన పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఏపీవైపు మళ్లేలా చేశాయన్నారు.

డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తుర్లపాడు గ్రామ పరిధిలో రైతు ఈదర వీర శంకర్రావు మొక్కజొన్న పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో రైతులకు డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారి విధానం గురించి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా రోజురోజుకీ అభివృద్ధి చెందుతుంది నిత్యం జరుగుతున్న పరిశోధనల ఫలితంగా కొత్త కొత్త ఆవిష్కరణలు, యంత్ర పరికరములు వినియోగదారులకు అందుబాటులో వస్తున్నాయి. ఇలాంటి ఆవిష్కరణలో భాగంగా డ్రోన్ల వినియోగంతో పురుగుమందులు, అలాగే నీటిలో కరిగే ఎరువుల పిచికారికి ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా కొన్ని పంటలలో కొంత ఎత్తు పెరిగిన తర్వాత పురుగు మందులు పిచికారి చాలా కష్టతరం అవుతుంది. ఇటువంటి సమయంలో డ్రోన్లతో పిచికారి చేయటం వల్ల పురుగులను సమర్థవంతంగా నియంత్రించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా డ్రోన్ తో పిచికారి అనేది తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, 90 శాతం నీరు మరియు 95% సమయం ఆదా చేయవచ్చని తెలిపారు. డ్రోన్లతో పిచికారి చేయడానికి తప్పనిసరిగా శిక్షణ పొంది ఉండాలి. ఈ కార్యక్రమంలో ప్రగతి కిసాన్ డ్రోన్ గ్రూపు, పొలస డ్రోన్ పైలెట్ కుంభ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఏపీ ఎన్జీవో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ సత్తెనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు పెండెం మణిరావు కార్యదర్శి ఎస్.అంబేద్కర్, జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, మహిళా ఉపాధ్యక్షురాలు కుసుమ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఇబ్రహీం, పి.రాంబాబు, కె.రాజేష్, బి. కొండలరావు, ఎం.టి.నాగేశ్వరరావు, షేక్ కరీముల్లా, గంటా శ్రీనివాసరావు, షేక్ అష్రఫ్, డిసి మెంబర్లు ఈసీ మెంబర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వపు విలువలను దానగుణం నిలబెడుతుంది

ప్రజాశక్తి - రెంటచింతల

దానగుణం అనేది మానవత్వపు విలువలను నిలబెడుతుంది. పేదలకు నిరాశ్రయులకు వికలాంగులకు చేసే దానం ఎంతో పుణ్యం. మనకున్న దానిలో ఎంతో కొంత ఇవ్వడం గొప్ప మనసుకు నిదర్శనం అని తహశీల్దార్ మేరీ కనకం అన్నారు. టీడీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ ఎం.రాజ్ కుమార్ తల్లి రత్నమ్మ వర్ధంతి వేడుకల్లో పేదలకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అనిల్ కుమార్,టీడీపీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, సుమంత్ రెడ్డి ,సొసైటీ చైర్మన్ జోజిరెడ్డి, ఆర్ఐ పాల్గొన్నారు.

పావిత్రిబాబు పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీసీ సంక్షేమ సంగం నాయకులు, తెనాలిలో నివాళులర్పిస్తున్న అన్నాబత్తుని శివకుమార్, రిసోర్స్‌సెంటర్‌లో మాట్లాడుతున్న రజని

సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

సంఘసంస్కర్త–తొలి మహిళా ఉపాధ్యాయిని–రచయిత్రి– అణగారిన వర్గాల ముఖ్యంగా స్త్రీల విద్యా వ్యాప్తికి క అషి చేసిన "చదువుల తల్లి"సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ అన్నారు. శనివారం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పలువురు బీసీ నాయకులతో కలిసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కె.స్వాతి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు తోట గౌరీ శంకర్, జొన్నాదుల వెంకటకృష్ణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మి, నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, జిల్లా నాయకులు ఉడతా శ్రీనివాసరావు,మర్రివాడ రాజశేఖర్ పాల్గొన్నారు..

ప్రజాశక్తి - తెనాలి

తొలి మహిళా ఉపాధ్యాయినిగా పనిచేసిన సావిత్రిబాయి పూలే మహిళలలో విద్యావ్యాప్తికి ఎనలేని క అషి చేశారని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. స్థానిక గంగానమ్మపేట లెక్చరర్స్ కాలనీలోని వైసిపి కార్యాలయంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్యవేదిక కన్వీనర్ అక్కి దాసు కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రసాదం సురేష్, పెసర్లంక రమణ, ఆనందన్న, షేక్ దుబాయ్ బాబు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

కొలకలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో

సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) ఆధ్వర్యంలో రూరల్ గ్రామం కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. కంచర్ల రజని అధ్యక్షతన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు డిబిఆర్సి ఏర్పాటుచేసిన బహుమతులను ప్రధానోపాధ్యాయులు మాచర్ల నాగేశ్వరరావు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట శ్రీనివాసరావు, మత్తేఅన్నారావు, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో

ప్రజాశక్తి - తెనాలిరూరల్

సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు తెనాలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిసి సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెనాలి పట్టణ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదులు మహేష్, అశోక్ వర్ధన్, ఎ.వెంకటేశ్వరరావు, సిహెచ్.ఆంజనేయులు, అన్నం పిన్నారావు, దివి సత్యం, షేక్ సుభాని, కొడాలి సుబ్రహ్మణ్యం, నాని, రాజా రమేష్, చైతన్య పవన్ ,శ్రావణ్, పెసర్లంక శ్రీను, వెంకటరత్నం, జస్వంత్, దేశ బోయిన పోతురాజు, బొంత నారాయణ, కృష్ణవేణి, శివ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని అభివృద్ధి పనులకు ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక బోస్ రోడ్డులోని నవయుగ హెూటల్ నుంచి చిట్టి ఆంజనేయ స్వామి గుడి వరకు రోడ్డుకిరువైపులా విస్తరణ, డ్రెయిన్ల నిర్మాణం, సాయిబాబా గుడి నుంచి చినరావూరు పార్క్ వరకు డ్రెయిన్లు నిర్మాణానికి ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కమిషనర్ జె.రామఅప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు, భాగస్వాములు కావాలని చెప్పారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, 28వ వార్డు కౌన్సిలర్ యాతాటి అనిల్, మున్సిపల్ ఇంజనీర్ పి.శ్రీకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగికి లైఫ్ సర్టిఫికెట్ చేస్తున్న యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రశేఖర్ రెడ్డి

పెన్షనర్స్‌కు జీవన ధ్రువ పత్రాల మంజూరు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పెన్షనర్స్‌కు జీవన్ ప్రమాణ్ ద్వారా ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్ ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్ చేస్తున్నామని యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఆదార్,ఫోన్ నెంబర్ల ద్వారా నమోదు చేస్తున్నామని తెలిపారు. సాయంత్రం మూన్ లైట్ స్టూడియో వద్ద నాలుగు గంటల నుండి తొమ్మిది గంటల వరకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.నడవలేక మంచానికే పరిమిత మైన వ అద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్ళి సేవలు చేస్తామని తెలిపారు. వివరాలకు 9985000681 లేదా 94929 06825 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు. ఆర్.టి.సి విశ్రాంత ఉద్యోగి శంకర్‌రెడ్డి, నాయకులు కె.వెంకటనారాయణ పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న నార్త్ సబ్ డివిజన్ డిఎస్‌పి మురళీకృష్ణ, ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

మత్తురహిత సమాజం దిశగా అడుగులు

మత్తు పదార్థాల నివారణకు కాజ గ్రామంలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గంజాయి సహా అన్ని రకాల మత్తు పదార్థాల నుంచి సమాజాన్ని విముక్తం చేయడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసు శాఖ దృఢ చర్యలు చేపడుతోందని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సరైన ధృవపత్రాలు లేని 58 వాహనాలను సీజ్ చేసినట్లు డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా, నిల్వలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్నాయన్న సమాచారం నేపథ్యంలో ముందస్తు నివారణ చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా కార్డన్ చేసి, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు, వాహనాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గతంలో నేర చరిత్ర ఉన్నవారు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్నవారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామస్తుల చేత 'గంజాయి వద్దు' అనే సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి గ్రామీణ సిఐ ఎ.వి.బ్రహ్మం, పట్టణ సీఐ వీరాస్వామి, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, నార్త్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలి రౌండ్‌లో 60 జట్ల విజయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కే.ఎల్. విశ్వవిద్యాలయంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్ 2026 శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు మొదటి రౌండులో మొత్తం 128 జట్లు పోటీ పడ్డాయి. వాటిలో 60 జట్లు గెలుపొందగా 4 జట్లు ఫలితాలు డ్రాగా ముగిసింది. తొలి రౌండ్ లో గెలుపొందిన జట్లు ఆదివారం నాడు రెండవ రౌండులో తొలి పడనున్నాయి. శనివారం నాడు గెలుపొందిన జట్లలో తమిళనాడుకు చెందిన భారతీయార్ యూనివర్సిటీ, ఎపికి చెందిన శ్రీకృష్ణదేవ రాయలు యూనివర్సిటీ పైన విజయం సాధించిందని ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు.

బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. శనివారం వి.జె. జూనియర్ కాలేజి ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 9 నుంచి 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మంగళగిరి నియోజకవర్గంలోని సుమారు వెయ్యి మందికి పైగా బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి తల్లిదండ్రులు 7207403150 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆంకాలజిస్టులు, వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో సురక్షితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ప్రాజెక్ట్ శక్తి చైర్మన్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, ప్రాజెక్ట్ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహుని సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి దంపతులు

నృసింహుని ఆలయాన్ని సందర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - మంగళగిరి

సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి పి.నరసింహ దంపతులు శనివారం స్థానిక పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ వి.ఓ. కె.సునీల్‌కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. ఎగువ, దిగువ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెన్షనర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికైన తాటి కృష్ణారావు, పెద్దిరాజు

మంగళగిరి ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శని వారం అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నికలు జరగగా, మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్ అధ్యక్షునిగా తాటి కృష్ణారావు నాయుడు, ఉపాధ్యక్షులు యు.పెద్దిరాజు, కార్యదర్శి గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.ఎస్.కె.శ్రీధర్, సహాయ కార్యదర్శి తుకారం, కోశాధికారి ఎస్.శివశంకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా పి.జనార్ధనరావు, ఎ.భాస్కరరెడ్డి, రంగారెడ్డి, సీహెచ్. సాంబశివరావులతో కమిటీ ఎన్నికైంది.

కార్యదర్శిగా చిన్న తిరుపతి నాయుడు గెలుపు..

అసోసియేషన్ కార్యాలయంలో ఉదయం అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నిక జరిగింది. పోటీలో గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, వీకే గోవర్ధనరావు పోటీపడ్డారు. పోటీలో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్టు ప్రకటించారు. మొత్తం 138 ఓట్లుకు గాను 118 ఓట్లు పోలయ్యాయి. చిన్న తిరుపతి నాయుడుకు 78 ఓట్లు, గోవర్ధనరావుకు 36 ఓట్లు, నాలుగు చెల్లని ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఉప కమిషనర్ లీలా కుమార్

శివాలయంలో ఆరుద్రోత్సవం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అన్నాభిషేకం, లోక కళ్యాణం కోసం ఆరుద్రోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలియజేశారు. ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించామని, గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని లీలాకుమార్ తెలియజేశారు.

మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 రెండవ రౌండ్ డ్రా

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ –4 మ్యాచ్ లు గత 14 రోజులుగా కొనసాగుతున్నాయి. 128 జట్టుల మధ్య మొదటి రౌండ్ 64 మ్యాచ్ లు రేపటితో ముగియనున్నాయి. సోమవారం నుండి ఎంపీఎల్ సీజన్ – 4 రెండవ రౌండ్ మ్యాచ్ లు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మారిషస్ అధ్యక్షునికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు మారిషస్ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ శని వారం గుంటూరు చేరుకున్నారు. స్థానిక వెల్‌కం హెూటల్ వద్ద మారిషస్ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్‌కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం ఉదయం 10.30 గంటలకు బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో మారిషస్ అధ్యక్షులు హాజరుఅవుతారని అధికారులు తెలిపారు.

మలినేని కాలేజీలో రేపు ముందస్తు సంక్రాంతి సంబరం

ప్రజాశక్తి-గుంటూరు

వ ల్ల డి గుం ట లో ని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో జనవరి 5 ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు తెలిపారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గంటా శ్రీనివాసరావు, మాజీ ఏఎఎస్ అధికారి డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, అనువాదిని ఎఐ సీఈఓ బుద్ధ చంద్రశేఖర్, ఈనాడు ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈవేడుకలలో భాగంగా కళాశాలలో నూతనంగా నిర్మించిన భవనం గాయత్రి సదన్‌ను అతిథులు ప్రారంభిస్తారన్నారు. సంక్రాంతి పండుగ శోభ ఉట్టిపడేలా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మలినేని పెరుమాళ్ళు, అధ్యాపకులు

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా సీనియర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజిలో సీనియర్ విద్యార్థులకు శనివారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో ఏపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్య జీవితాలను మార్చే శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. బాలికలు స్వయంగా ఎదగాలంటే విద్యతోపాటు ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నృత్యాలు, గేయాలతో అలరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కె.మస్తాన్‌వలి, ఆలపాటి శ్రీవాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయటానికి వైజ్ఞానికి ప్రదర్శనలు దోహదం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులలో సృజనాత్మకత, మేధోసంపత్తిని వెలికితీయటానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర అన్నారు. చౌడవరంలోని శ్రీవెంకటేశ్వరా బాలకుటీర్‌కు చెందిన చేతన పాఠశాలలో ఆర్ట్స్, సైన్స్, ఫైనార్ట్స్ డైమండ్ జూబ్లి ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవీంద్ర హాజరై మాట్లాడుతూ చిన్న వయస్సులోనే లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అది సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నార్త్ అమెరికాలోని ఎస్‌ఎపి సొల్యూషన్స్ ఆర్కిటెక్ట్ ఎ.వి.పవన్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ ధృక్పదంతో కూడిన క్రమశిక్షణ నేటి తరానికి ఎంతో అవసరమని అన్నారు. ఆయుష్ హాస్పిటల్ శిశు వైద్యులు డాక్టర్ డి.రాకేష్‌బాబు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరం అని, అటువంటి బాలకుటీర్‌లో చదువుకొని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. బాలకుటీర్ వజ్రోత్సవాల గురించి విద్యార్థుల బుర్రకథ అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్ర మంలో చేతన కార్యని ర్వాహకులు మరుద్వతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి.నస్రీన్, మల్లికార్జు నరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసన్న, పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలిస్తున్న డాక్టర్ రవీంద్ర

గ్రామాల విలీనం దుమారం

7 వీక్షణం

గ్రామాలను పట్టణాల్లో కలిపాలన్న ఆతృత అధికార యంత్రాగంలో కన్పిస్తుండగా అందుకు ప్రజా ప్రతినిధులు వత్తాసు పలుకుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు హడావుడిగా గ్రామాలను పట్టణాల్లో కలిపడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించడం టిడిపి, వైసిపిలకు పరిపాటిగా మారింది. 2020లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పొన్నూరు, బాపట్ల, మంగళగిరి, తాడేపల్లి, నరసరావుపేట పట్టణాల్లో గ్రామాల విలీనం వల్ల అప్పట్లో టిడిపి నాయకులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకు వచ్చారు. ఇందువల్ల ఈ పట్టణాలకు 2021లో ఎన్నికలు జరగలేదు. గత ఆరేళ్లుగా ఈ పట్టణాలకు ఎన్నికలు లేకుండానే కాలం గడిచిపోయింది. మళ్లీ ఈఏడాది మార్చి తరువాత జరిగే మునిసిపల్ ఎన్నికల్లో అయినా ఈపట్టణాలకు ఎన్నికలు జరుగుతయా లేదా అన్న అంశం సందిగ్ధంగా మారింది. తాడేపల్లి, మంగళగిరి పట్టణాలతోపాటు మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని పలు గ్రామాలను విలీనం చేస్తూ గత ప్రభుత్వం మునిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు నిలిచిపోయాయి. మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌తోపాటు పొన్నూరు, బాపట్ల, నర్సరావుపేట పట్టణాలకు ఎన్నికల జరగక కేంద్రం నుంచా రావాల్సిన గ్రాంట్లు అన్ని నిలిచిపోయాయి. అలాగే 2012లో గుంటూరు కార్పొరేషన్‌లో 10 గ్రామాలను విలీనం చేయగా లాల్‌పురం గ్రామ సర్పంచ్ కోర్టును ఆశ్రయించడంతో మునిసిపల్ ఎన్నికలపై స్టే విధించారు. గుంటూరు కార్పొరేషన్‌కు 10 ఏళ్లఎన్నికలు జరగలేదు. కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు 10 ఏళ్ల రాలేదు. ఇలాగే తాజాగా గుంటూరు కార్పొరేషన్‌లో 18 గ్రామాల విలీనం కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపానదలు పంపుతూ గత నెల 27న మునిసిపల్ కార్పొరేషన్ తీర్మానం చేసింది. ఈ తీర్మానంను వైసిపి కౌన్సిల్ సమావేశంలో వ్యతిరేకించింది. ఈ తీర్మానం టిడిపిలో కూడా దుమారం లేపింది. తనకు తెలియకుండా తాను చెప్పినట్టు పెదకాకాని గ్రామాన్ని కలపడాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తప్పుపట్టారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, కొంత మంది టిడిపి కార్పొరేటర్లు అత్యుత్సాహంతో వ్యవహరించి తన పేరుతో పెదకాకాని గ్రామాన్ని విలీనం తీర్మానంతో ఉంచడంపై మాధవి కేంద్ర మంత్రి పెమ్మసాని, మేయర్ రవీంద్ర సమక్షంలోనే తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకు గళ్ళా రామచంద్రావుకు మధ్య తీవ్ర విబేధాల నేపథ్యంలో కౌన్సిల్ తీర్మానం తమ మధ్య మరింత అగాధం పెరుగుతుందని భావించిన గళ్ళా మాధవి వెంటనే ఖండించారు. ఈ తీర్మానంను తాను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే తీర్మానం చేయడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఎమ్మెల్యే నరేంద్ర మాత్రం తమ నియోజకవర్గంలో ఏ గ్రామాన్ని గుంటూరులో కలపబోమన్నారు. గ్రామాల్లో ఉన్న భూములను ఇతర అవసరాలకు మార్పిడి జరిగితే వచ్చే ఆదాయంకోసం కార్పొరేషన్ అధికారులు విలీనం కోసం ఆసక్తి చూపిస్తున్నారనే విమర్శలు అధికార పార్టీ నుంచి విన్పిస్తున్నాయి. కార్పొరేషన్‌లో గతంలో కలిపిన 10 గ్రామాల్లో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. పన్నుల భారం పెరగడం తప్ప మౌలిక సదుపాయాల గురించి పట్టించుకునే నాథుడు లేరు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో తాగునీటి సదుపాయం లేదు. అంతేగాక వచ్చే జనగణన పూర్తికాకుండా గ్రామాలు, పట్టణాలను సరిహద్దులుమార్చడం తగదనే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. గ్రామాల విలనం వల్ల రాజకీయంగా స్థానికులకు అనేక అవకాశాలు తగ్గుతాయని చెబుతున్నారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, ఎంపిపి, జెడ్‌పిటిసి పదవులకు ఎంతో మందికి అవకాశం వస్తుందని రూరల్ మండలంలో 11 గ్రామాలను కలిపితే కేవలం నాలుగు డివిజన్లు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల విలీనంపై తగిన అధ్యయనం అవసరమని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

ట్రంప్ సుంకాలతో ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలం

ప్రజాశక్తి-గుంటూరు

ట్రంప్ సుంకాలు 2025లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేశాయని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. అవగాహన ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో 2025లో ప్రపంచ, జాతీయ రాజకీయ అంశాలపై నిర్వహించిన విశ్లేషణ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ ట్రంప్ సుంకాల వల్ల మన దేశంలో రొయ్యలు, వస్త్ర పరిశ్రమ, వ్యవసాయ రంగం నష్టపోయిందన్నారు. ట్రంప్ ఆంక్షల వల్ల భారత విద్యార్థులు నష్టపోయారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వల్ల అనేక పెద్ద కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగించాయన్నారు. దేశ సరిహద్దులలో ఉన్న నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొందని చెప్పారు. ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న 'సర్' దేశవ్యాప్త విమర్శలకు గురై లక్షలాది ఓట్ల తొలగింపునకు కారణమైందన్నారు. ఆపరేషన్ కగార్ ద్వారా నక్సలైట్ల ఉద్యమం తీవ్ర నష్టాలు ఎదుర్కొందని వివరించారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమూలంగా మార్చటం అనేక విమర్శలకు గురైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ నిర్ణయాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవని, నిరుద్యోగం పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలోకి తీసుకురావటంపై అన్ని రంగాల నుండి వ్యతిరేకత ఉందన్నారు. సభకు బి.దయాసాగర్ అధ్యక్షత వహించగా, విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

విజ్ఞాన్స్ యూనివర్సిటీ చీఫ్ లైబ్రేరియన్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎన్‌టీఆర్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్ ఆచంట రజనీకుమారి అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నుంచి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. రజిని కుమారి 'ఇన్ఫర్మేషన్ నీడ్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సీకింగ్ బిహేవియర్ ఆఫ్ ఫ్యాకల్టీ మెంబర్స్ ఆఫ్ విజ్ఞాన్స్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ -ఏ స్టడీ' అనే అంశంపై పరిశోధన చేశారని, శ్రీకష్ణదేవరాయ యూనివర్సిటీ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ దాశరథి రవీందర్ మార్గదర్శకుడిగా వ్యవహరించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆచంటి రజనీకుమారిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అభినందించారు.

రజనీకుమారిని అభినందిస్తున్న లావు రత్తయ్య

శారదా నికేతన్‌ను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్.సలీంభాషా శనివారం బ్రాడీపేటలోని శారదా విద్యానికేతన్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు అమలవుతున్న 75 రోజుల జిఎఫ్ఎల్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి స్ట్రీమ్ స్థాయి నుండి మౌంటెన్ స్థాయికి, మౌంటెన్ నుండి ఆకాశం స్థాయికి వచ్చే విధంగా కృషి చేయాలని ఈ విషయంలో ఎవరూ రాజీపడొద్దని అన్నారు. ప్రతి విద్యార్థికి చదవటం, రాయటం వారి స్థాయికి తగిన విధంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా కృషి చేయాలని, ఇప్పటి నుండి తమ పరిధిలో ఉన్న పిల్లలు అందరూ పాఠశాలకు వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించ బడుతున్న భవిత కేంద్రాన్ని పరిశీలించి, ఐఈఆర్‌పి, ఫిజియోథెరపిస్ట్‌ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ సలీంభాషా